# కిక్కిరిసిన రైళ్లు



**విశాఖపట్నం, -నవభుమి :** సంక్రాంతి ప్రయాణాలు ఊపందుకున్నాయి. విద్యాలయాలతోపాటు దాదాపు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు ఆదివారం నుంచి సెలవులు కావడంతో చాలామంది శనివారం కుటుంబ సమేతంగా స్వస్థలాలకు బయలుదేరారు. దీంతో భువనేశ్వర్, విజయవాడ, గుంటూరు, సికింద్రాబాద్, చెన్నై ప్రాంతాల వైపు వెళ్లే ఎక్స్‌ప్రెస్, సూపర్‌ఫాస్ట్ రైళ్లతోపాటు విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం, పలాస, నౌపడ, రాయగడ చుట్టుపక్కల ప్రాంతాలకు వెళ్లే పాసింజర్ రైళ్లు రద్దీగా మారాయి. మరోవైపు ఇతర ప్రాంతాల నుంచి విశాఖ, విజయనగరం చుట్టుపక్కల ప్రాంతాలకు వచ్చేవారితో శనివారం రైల్వే స్టేషన్ కిటకిటలాడింది.ఎక్స్‌ప్రెస్ రైళ్లకు రద్దీ శనివారం విశాఖ నుంచి బయలుదేరిన, ఇతర ప్రాంతాల నుంచి విశాఖ మీదుగా నడిచిన రైళ్లు జనంతో కిక్కిరిశాయి. గుంటూరు, విజయవాడ చుట్టుపక్కల ప్రాంతాల నుంచి రాయగడ (17243), రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ (12717)లు ప్రయాణికులతో కిటకిటలాడుతూ వచ్చాయి. అలాగే విశాఖ నుంచి విజయవాడ, సికింద్రాబాద్, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వెళ్లే జన్మభూమి, సింహాద్రి, రత్నాచల్, విశాఖ, తిరుమల, గోదావరి, గరీబ్‌రథ్, ఎల్‌టీటీ, మహబూబ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ వంటి రైళ్లు కూడా అలాగే వెళ్లాయి.కిక్కిరిసిన పాసింజర్ రైళ్లు విశాఖ నుంచి ఉత్తరాంధ్రలోని కొత్తవలస, విజయనగరం, పార్వతీపురం, బొబ్బిలి, చీపురుపల్లి, పొందూరు, శ్రీకాకుళం రోడ్డు, తిలారు, కోటబొమ్మాళి, నౌపడా, పలాస, మందస, సోంపేట, ఇచ్ఛాపురం వంటి ప్రాంతాలకు వెళ్లేవారిలో అత్యధికులు రైళ్లను ఆశ్రయించాయి. దీంతో విశాఖ-భువనేశ్వర్ ఇంటర్‌సిటీ (22820), గుంటూరు-రాయగడ ఎక్స్‌ప్రెస్ (17243) రైళ్లతోపాటు విశాఖ-భవానీపట్న (58504), విశాఖ-బ్రహ్మపూర్ (58532), విశాఖ-పార్వతీపురం పాసింజర్ (67287), విశాఖ-కోరాపుట్ (58538), విశాఖ-గునుపూర్ (58506), విశాఖ-రాయపూర్ (58528) పాసింజర్ రైళ్లు రద్దీగా నడిచాయి.నేడు సింహాద్రి ఎక్ప్రెస్ రద్దు ప్రభావం విజయవాడ డివిజన్‌లో జరుగుతున్న నాన్ ఇంటర్ లాకింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో విశాఖ నుంచి గుంటూరు వెళ్లే సింహాద్రి ఎక్స్‌ప్రెస్ (17240)ను ఆదివారం రద్దు చేయడంతో ఆ ప్రభావం జన్మభూమి (12805), రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ (12717)లపై పడే అవకాశం ఉంది. అయితే ఆదివారం ఉదయం 8.00 గంటలకు విశాఖ నుంచి చర్లపల్లికి ప్రత్యేక జనసాధారణ్ రైలు ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రయాణికులకు కొంత ఊరట కలిగించే అవకాశాలు ఉన్నాయి.బస్ కాంప్లెక్స్‌లలోనూ...468 స్పెషల్స్ నడిపిన ఆర్టీసీతి): సంక్రాంతి ప్రయాణికుల రాకపోకలతో శనివారం ఆర్టీసీ ద్వారకా కాంప్లెక్స్, మద్దిలపాలెం బస్ స్టేషన్ కిటకిటలాడాయి. డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ విశాఖ రీజియన్ అధికారులు దూర ప్రాంతాలకు 138, జోనల్ పరిధిలోని ప్రాంతాలకు 330 ప్రత్యేక సర్వీస్‌లు ఆపరేట్ చేశారు. హైదరాబాద్ 25, విజయవాడ 45, రాజమండ్రి 30, కాకినాడ 30, భీమవరం 4, అమలాపురం 4 ప్రత్యేక సర్వీసులు నడిపారు. అలాగే జోన్ పరిధిలోని శ్రీకాకుళం 100, విజయనగరం 50, పార్వతీపురం 50, పాలకొండ 30, పలాస 50, టెక్కలి 20, సోంపేట 20, ఇచ్ఛాపురం 10 ప్రత్యేక సర్వీసులు ఆపరేట్ చేశారు. ప్రయాణికుల డిమాండ్ ఉంటే రాత్రికి కూడా ప్రత్యేక బస్సులు నడుపుతామని రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు ప్రకటించారు. ఆదివారం కూడా ఇదేవిధంగా డిమాండ్ ఉండే అవకాశం ఉందని, అందుకు తగ్గట్టుగా బస్సులు సమకూర్చుకుంటున్నామని ఆయన తెలిపారు.

# నర్సింగ్ కాలేజీలో సంక్రాంతి వేడుకలు



3


# నవభూమి

## జిల్లా అనుబంధం

13 జనవరి,2025 సోమవారం | పేజీలు:6

www.epaper.navabhoomi.in




### మాజీ సైనికుల కుటుంబ సభ్యులతో

# సంక్రాంతి సంబరాలు

◆ మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు



**బాపట్ల -నవభుమి :** మాజీ సైనికుల కుటుంబ సభ్యులతో సంక్రాంతి సంబరాలు జరుపుకోవటం సంతోషదాయకం అని మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలిపారు.సైనికులు సర్వ మతాలను గౌరవించుకొనే కార్యక్రమంలో భాగంగా తాండ్ర సాంబశివరావు ఆధ్వర్యంలో పట్టణంలోని విజయలక్ష్మిపురం మాజీ సైనిక సంక్షేమ కార్యాలయం ఆవరణలో సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించామన్నారు.ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా టిడిపి సీనియర్ మహిళా నాయకురాలు మండల పరిషత్ మాజీ అధ్యక్షురాలు మానం విజేత,మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వ్యవహరించారు.మాజీ సైనికుల కుటుంబ సభ్యులతో కలిసి సంక్రాంతి సంబరాలలో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందని మానం విజేత తెలిపారు.తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలలో కుల,మతాలకు అతీతంగా హిందువులతో పాటు ముస్లిం క్రిస్టియన్ మాజీ సైనికుల కుటుంబ సభ్యులు కూడా పాల్గొనటం భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనం అన్నారు.ముగ్గుల పోటీలలో మొదటి బహుమతిని అనూష,రెండవ బహుమతిని తాండ్ర వేంకటేశ్వరమ్మ,మూడవ బహుమతిని పువ్వాడ రాజాకుమారిలు గెలుపొందినట్లు సాంబశివరావు తెలిపారు.బాపట్ల ప్రజలకు రాష్ట్ర వ్యాప్త మాజీ సైనికులకు మాజీ ఎంపీపీ మానం విజేతలు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషరెడ్డి,ట్రెజరర్ పువ్వాడ యల్లమంద,ఉమ్మడి గుంటూరు జిల్లా కో-ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరిరావు,సీనియర్ మాజీ సైనికులు సిహెచ్ వి.కృష్ణారావు,డి. వెంకటేశ్వర్లు,రుకుమదరరావు, నారాయణ ప్రసాద్,షేక్ నిజాముద్దీన్,ఆడే కిషోర్,రాంప్రసాద్ రెడ్డి,పసుపులేటి ప్రసాద్,సీనియర్ మహిళా సభ్యురాలు మాధవీలత,మాజీ సైనికులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



2

# పోతునూరులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## కనుల పండుగగా పోతునూర్ హై స్కూల్లో 1996- 97 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**దెందులూరు జనవరి 12 నవభూమి** ఒకే పాఠశాలలో ఒకే గ్రామంలో చదివిన వారందరూ రకరకాల రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నప్పటికీ ఒకే రోజు అందరూ కలుసుకుని ఆత్మీయ సమ్మేళనం చేసుకోవడం చాలా అభినందనీయమని ఇలాంటి కార్యక్రమాలు చేస్తుంటే చాలా ఆనందంగా ఉందని పోతునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ హెచ్ఎం గురుమూర్తి. గణిత ఉపాధ్యాయుడు ఎం సీతారామయ్య ప్రస్తుత హెచ్ఎం వల్లి అన్నారు. ఆదివారం దెందులూరు మండలం పోతునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996 97 ఆర్థిక సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులందరూ కలిసి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు సున్నా సుధీర్ .జీ జయ రామ్. కే శ్రీనివాసరావు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలలో సంతోషంగా గడిపిన రోజులు సరదాగా బాధపడిన రోజులతో పాటు ఎన్నో ఆడుపోర్టులను ఎదుర్కొని ఇప్పుడు ఒకే వేదికపై అందరూ కలవడం చాలా ఆనందంగా ఉందని జీవితంలో ఇలాంటి ఘట్టాన్ని మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆగుల నాగు.తో పాటు పలువురు మహిళలు ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

# నెల్లూరు జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ ఆనంద్,జాయింట్ కలెక్టర్ కార్తీక్



**నెల్లూరు,జనవరి 12,నవభూమి:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లా ప్రజలకు కలెక్టర్ ఒ ఆనంద్,జాయింట్ కలెక్టర్ కార్తీక్‌లు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ ఏడాది జిల్లాలో పంటలు బాగా పండి రైతులు,ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాక్షించారు.జిల్లా అధికార యంత్రాంగం సమర్ధవంతంగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అందించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం సహాయ సహకారాలతో జిల్లా అభివృద్ధి పథంలో నడవాలని,ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు.జిల్లా సర్వతో ముఖాభివృధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు.

# చీకట్లు తొలగి వెలుగులు నిండాలి::వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు,జనవరి 12,నవభూమి::** భోగి సందర్భంగా జీవితంలో చీకట్లు తొలగి వెలుగులు నిండాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గారు అన్నారు. సోమవారం భోగి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు,టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. కష్టాలన్నీ భోగి మంటల్లో కావలిపోయి కొత్త ఆనందాలు జీవితంలో వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ భోగి ప్రజలకు అన్ని భాగ్యాలను అందించాలని, రేపటికి ఘనంగా స్వాగతం పలకాలని అన్నారు. ప్రతి ఒక్కరూ భోగి మంటలు వేసి కొత్త శకానికి స్వాగతం పలకాలని వివరించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారి సారథ్యంలో ప్రజలకు సుపరిపాలన అందుతుందని చెప్పారు.

## గాలాయి గూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాల

# వాల్ పోస్టర్లు విడుదల

- ◆ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి తన నియోజవర్గంలో ఉండడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నా
- ◆ దెందులూరు ఎమ్మెల్యే చింతామనేని ప్రభాకర్







**దెందులూరు జనవరి 12 నవభూమి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతి ఎక్కువ రోజులు జరిగే ఉత్సవాలలో పేరుపొందిన ఏలూరు జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా చల్లని తల్లిగా గ్రామ దేవతగా పేరు పొందుతూ రాష్ట్రస్థాయిలో సుప్రసిద్ధ గాంచిన ఏలూరు జిల్లా దెందులూరు మండలం గాలాయిగూడెం గ్రామంలోని గ్రామదేవత శ్రీ అచ్చుమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలను అంగరంగ వైభవంగా కనుల పండుగ నిర్వహించేందుకు ఉత్సవాలు విజయవంతం కావడానికి తన వంతుగా అన్ని సహాయ సహకారాలు అందిస్తానని దెందులూరు శాసనసభ్యులు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఫైర్ బ్రాండ్ చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఆదివారం దెందులూరు నియోజకవర్గం లోని దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో శ్రీ గాలాయి గూడెం అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ కమిటీ మరియు ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితులచే సమూహార్తాన్ని ఫిబ్రవరి 4వ తేదీన నిర్ణయించడం జరిగిందని గాలాయగూడెం శ్రీ అచ్చుమ్మ పేరంటాలమ్మ ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు దెందులూరు శాసనసభ్యులు చింతామనేని ప్రభాకర్ కు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి చింతమనేని ప్రభాకర్ అచ్చుమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవ వాల్పోస్టర్లను విడుదల చేశారు.దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామములో వెలసిన శ్రీ అచ్చుమ్మ పేరంటాలు తల్లి 68వ వార్షికోత్సవం శ్రీ అచ్చుమ్మ పేరంటాల తల్లి ఉత్సవములు ది 04-02-2025నుండి 12-02-2025 వరకు జరుగుతాయని 13-02-2025 తేదీని వేలాదిమందికి మహా అన్న సమాధాన కార్యక్రమం కలదు అని ఉత్సవ కమిటీ వారు తెలియజేశారు. నిర్మాణం చేయడం పూర్తయిందని ఎమ్మెల్యే ప్రభాకర్ కు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాలాయగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు. తెలుగు యువత మండల అధ్యక్షులు ఏనుగు రామకృష్ణ .గ్రామ తెలుగు యువత అధ్యక్షులు దోర్నేపల్లి రమేష్. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెన్నమనేని రాజా. పూజారి రాజశేఖర్. జనసేన నాయకులు పంచాయతీ వార్డు మెంబర్ పూజారి వెంకటరత్నం నాయుడు. జనసేన నాయకులు పూజారి సీతారాం. పలుగురు టిడిపి నేతలు ఉన్నారు

# వైఎస్ఆర్‌టిఏ డైరీలను ఆవిష్కరించిన

## ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

- ◆ చంద్రశేఖర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ ఆర్ టి ఏ ఉపాధ్యాయ సంఘం నాయకులు





**నెల్లూరు,జనవరి 12,నవభూమి:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గం కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని వైయస్సార్ ఆర్టిఏ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జాలి రెడ్డి ఆధ్వర్యంలో ప్రకాశం, నెల్లూరు,చిత్తూరు జిల్లాల వైఎస్ ఆర్ టి ఏ నేతలు,ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వైఎస్ ఆర్ టి ఏ నూతన సంవత్సర క్యాలెండర్,డైరీలను ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగాపర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని ప్రత్యేకంగా సత్కరించి.. వైయస్ ఆర్ టి ఏ డైరీలకు 1 లక్ష రూపాయలు విరాళంగా అందజేసినందుకు.. ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం ఉపాధ్యాయుల సమస్యలు,వైఎస్ఆర్టిఏ బలోపేతం పై చంద్రశేఖర్ రెడ్డితో పలు సమస్యలపై వారు చర్చించారు.ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మట్టిగుంట మహేశ్వరరావు, రమణారెడ్డి, నెల్లూరు జిల్లా నుంచి వైఎస్ఆర్టిఏ నేతలు శివ శంకర్ రెడ్డి, రఘునాథ రెడ్డి, సురేంద్ర,చిత్తూరుజిల్లా నుంచి గోవింద స్వామి ,వైఎస్ఆర్టిఏ సంఘ ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం నింపాలి

## రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

## రాష్ట్ర మంత్రిలు పొంగూరు నారాయణ,ఆనం ఆనం రామనారాయణరెడ్డి





**నెల్లూరు, –నవభుమి :** తెలుగువారి పెద్ద సంక్రాంతి పండుగ,ప్రతి కుటుంబంలో సంతోషం నింపే నిండైన పండుగ సంక్రాంతి అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిలు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజలందరికీ భోగి,సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు రాష్ట్ర మంత్రులు పొంగురు నారాయణ,ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.తెలుగు వారి వారసత్వానికి,మనుషులంతా కలిసి ఉంటే కలిగే ఆనందాలకు,మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని,ఈ పండుగ అందరి కుటుంబాలలో అష్ట ఐశ్వర్యాలు, సుఖ సంతోషాలు, సకల సౌభాగ్యాలు కలుగ జేసి ఆనందంగా జరుపుకోవాలని మంత్రిలు ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రజలకు ఒక అద్భుతమైన రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దేందుకు, రాష్ట్ర ప్రజల సంక్షేమం,అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర ప్రభుత్వానికి సంక్రాంతి లక్ష్మి కరుణ కటాక్షాలు పుష్కలంగా ఉండాలని మంత్రిలు ఆకాంక్షించారు.

# స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బిజెపి నేతలు

**నెల్లూరు,జనవరి 12,నవభూమి::**స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నెల్లూరు నగరంలోని ములుముడి బస్టాండ్ వద్ద ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి బిజెపి జిల్లా అధ్యక్షులు సిపారెడ్డి వంశీధర్ రెడ్డి పూలమాలల తో నివాళులర్పించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ యువతకు రోల్ మోడల్,స్ఫూర్తికి మూలమైన స్వామి వివేకానంద అని,యువతను దేశ భవిష్యత్తుగా చూశారనీ,శారీరక, మానసిక, మరియు ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించుకోవాలని కోరారు.బిజెపి జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతిని, ఖ్యాతిని, విశిష్టతను అంతర్జాతీయ వేదికపై ప్రపంచానికి చాటిన ఆధ్యాత్మికవేత్త అని,గురువు పేరుతో మఠాలు, విద్యాలయాలు స్థాపించి ఎందరినో సమాజసేవకు అంకితంచేసిన తత్వవేత్తబీ తన ప్రసంగాలు, బోధనలతో యువతకు ప్రేరణగా నిలిచిన స్ఫూర్తిప్రదాత అన్నారు.రాష్ట్ర సెల్స్ ఇన్చార్జి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, సుస్థిర భవిష్యత్తు కోసం బాధ్యత,దృఢచిత్తంతో దేశాన్ని నిర్మించడానికి యువత పునరంకితమవ్వాలని కోరారు.బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ సింగ్ కోటమిట్ట సెంటర్ నుండి ములుముడి బస్టాండ్ వరకు సుమారు 100 మంది యువతతో ర్యాలీగా వచ్చి వివేకానంద విగ్రహానికి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం విజయకుమార్,జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్,ఓబీసీ జోనల్ ఇంచార్జ్ ముక్కు రాధాకృష్ణ గౌడ్,రంగరాజన్, జగన్,మదన్ సాయి రెడ్డి,ప్రసాద్,అవినాష్,కిరణ్ ,సుబ్బారావు, మెంటా రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.



## దెందులూరు విజయ నగేష్ మరియు బిఆర్‌డి

# నర్సింగ్ కాలేజీలో సంక్రాంతి వేడుకలు











**దెందులూరు జనవరి 12 నవభూమి** దెందులూరు బి.ఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు సంప్రదాయబద్ధంగా అంగరంగ వైభవంగా కనులు పండుగ ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పురాతన వంట సామాన్లు,పిండి వంటలు,బొమ్మల కొలువు మరియు భోగిపళ్ళు పోయుట, పొంగలి తయారు చేయుట, పురాతనమైనటు వంటి ఎడ్ల బండిని సుందరంగా అలంకరించారు. మరి ఈ సంక్రాంతి పండుగని గ్రామీణ వాతావరణంలో ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుగుతూ ఉంటుంది కాబట్టి ఒక గ్రామాన్ని తీసుకుని ఆ గ్రామంలో ఒక గృహము ఆ గ్రామంలో ఉండే పశువులు, మనుషులు, హరిదాసుల్ని చక్కటి బొమ్మలతోటి తయారుచేసి ప్రజలకు చూపించడం జరిగింది. అదేవిధంగా అది సాంప్రదాయ బద్ధంగా వరి కంకులతో అలంకరణ, అరటి మొలకలతో అలంకరణ, ధాన్యం బస్తాలు, పురాతనటువంటి ఇత్తడి సామాన్లు, పురాతనటువంటి రోకలి, రోలు, తిరగలి ఇలాంటివన్నీ కూడా గ్రామస్తులకి దృశ్య రూపంలో చూపించడం జరిగింది. ఈ సంక్రాంతి వేడుకలను దెందులూరు గ్రామానికి చెందిన గ్రామ ప్రముఖులు తణుకు ప్రగతిశీల విద్యాసంస్థల చైర్మన్ మోటపర్తి రాజా. బి ఆర్ డి బి నర్సింగ్ కాలేజీ కరస్పాండెంట్ సుగుశెట్టి నూకరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా ఆవు పాలు, ఆవు నెయ్యి, ఆవు పిడకలతో, సాంప్రదాయ బద్ధంగా పొయ్యిమీద పొంగల్ని తయారు చేయడం, భోగుపళ్ళు పోయటం జరిగింది. మరి ఈ కార్యక్రమంలో మోటపర్తి రాజా భోగి మంటను వెలిగించి గ్రామస్తులకు, విద్యార్థులకు ఆనందాన్ని పంచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సంక్రాంతి సంబరాలు, సంక్రాంతి వచ్చింది అనేటువంటి పాటలకు నృత్యం చేసి గ్రామస్తులను అలరించడం జరిగింది. కోడి ఆటలు వేసి అందర్ని ఆనందపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొటపర్తి రాజా . రిటైర్డ్ మాస్టారు వెంకటాద్రి దెందులూరు పంచాయితీ ప్రెసిడెంట్ ఏసమ్మ .గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో జరుగుతున్న మొదటి సంక్రాంతి

# ప్రతి కుటుంబంలో ఆనందం నింపాలి

◆ టిడిపి నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి

**నెల్లూరు,జనవరి 12,నవభూమి::**సంక్రాంతి పండుగ సందర్భంగా నెల్లూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ముందస్తుగా బోగి మంటలు వేయడం జరిగింది.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి బోగి మంటలు వేశారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత జరుగుతున్న మొట్ట మొదటి సంక్రాంతి పండుగ అని,ఈ సంక్రాంతి ప్రతి కుటుంబంలో ఆనందం నింపాలని ఆకాంక్షించారు. తెలుగువారి పెద్ద పండుగ అయిన సంక్రాంతి ప్రతి కుటుంబంలో సంతోషం నింపే నిండైన సంక్రాంతి పండుగ అన్నారు.జిల్లా ప్రజలందరికీ భోగి, సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు తెలుపుతూ, మనుషులంతా కలిసి ఉంటే కలిగే ఆనందాలకు, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని,ఈ పండుగ అందరి కుటుంబాలలో అష్ట ఐశ్వర్యాలు,సుఖ సంతోషాలు,సకల సౌభాగ్యాలు కలుగ జేసి ఆనందంగా జరుపుకోవాలి ఆకాంక్షించారు.రైతులకు పంటలు బాగా పండి అందరూ సుఖ సంతోషాల తో తల తుగాలని కోరుకుంటూ అందరికీ బోగి,సంక్రాంతి,కనుమ పండుగ శుభాకాంక్షలు అని అన్నారు.ఈ కార్య క్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు టిడిపి నెల్లూరు జిల్లా బిజినెస్ సెల్ అధ్యక్షులు దరిశి హరికృష్ణ,నెల్లూరు టిడిపి కార్యాలయ కార్యదర్శి ఉరందురు సురేంద్రబాబు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ జ్ఞానేంద్ర,18వ డివిజన్ ఇంచార్జీ నెల్లూరు మురళీ,ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నరేంద్ర,వేవర్స్ సెల్ నాయకులు ఆశం సురేష్, ఉయ్యాల మస్తానయ్య, పత్తిపాటి వెంగయ్య నాయుడు,గంగినేనురమేష్ నాయుడు, పాల్గొన్నారు.



# అంజనీ శ్రీకారం వెంచర్లో ముగ్గుల పోటీలు









**నెల్లూరు,జనవరి 12,నవభూమి::** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని అలిపురం ప్రాంతంలో శ్రేయ రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అంజని శ్రీకారం వెంచర్లో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు.ఈ పోటీలలో సుమారు 500 మంది మహిళలు పాల్గొని.. రకరకాల ముగ్గులు వేశారు.ఈ ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి లక్ష రూపాయలు,ద్వితీయ బహుమతి 50 వేల రూపాయలు,తృతీయ బహుమతి 25 వేల రూపాయలు ప్రకటించారు.ఈ బహుమతుల ప్రధానానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,శుభమస్తు షాపింగ్ మాల్ అధినేత బయ్యారవి,మాజీ మేయర్ భాను శ్రీ, పలువురు ప్రముఖులు పాల్గొని.. శ్రేయ రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత ఆగస్ట్,రియల్ ఎస్టేట్ సిబ్బందితో కలిసి బహుమతులను అందజేశారు. అనంతరం భోగి మంటలు వేసి సంక్రాంతి పండుగ ఘనంగా జరుపుకున్నారు.

# సంక్రాంతికి మీ ముందుకు వస్తున్న సినీ నటి మీనాక్షి సందడి

**అమలాపురం. జనవరి12 .నవభూమి ప్రతినిధి** సంక్రాంతికి మీ ముందుకు వస్తున్న సినీనటి మీనాక్షి చౌదరి అమలాపురంలో ఆదివారం సందడి చేశారు .ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న ఆమెను చూసేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు సంక్రాంతికి వస్తున్నాం చిత్రం పూర్తి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ అని ఎక్కడున్నారు. ఈ చిత్రంలో ఎంకి మామ నటన పూర్తి కామెడీగా ఉందన్నారు .గత ఏడాది గుంటూరు కారం తో మీ ముందుకువస్తున్నానంటూ మూవీ కి రండి ఎంజాయ్ చేయండి అని అన్నారు. అనంతరం మీడియాతో ముచ్చటిస్తూ పచ్చని కోనసీమ పంట పొలాల ఆహ్లాదకరమైన వాతావరణంలో సంక్రాంతి చేసుకోవటం చాలా ఆనందదాయకం ఈ కోనసీమ రావటం కూడా చాలా అదృష్టమని ఆమె పేర్కొన్నారు.



# వంటకాలలో రుచులకు మారుపేరు "సెంట్రల్ రెస్టారెంట్"

- పెద్ద పెద్ద నగరాలకు కీటుగా చాయ్ కేఫ్,సెంట్రల్ రెస్టారెంట్
- ప్రజలందరూ సెంట్రల్ రెస్టారెంట్ ను సందర్శించి ఆదరించాలి
- ఆంధ్ర రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్
- అట్టహాసంగా చాయ్ కేఫ్,సెంట్రల్ రెస్టారెంట్ ప్రారంభం



**నెల్లూరు,జనవరి 12,నవభూమి::** నెల్లూరు నగరంలోని కిమ్స్ హాస్పిటల్ దగ్గర నూతన చాయ్ కేఫ్,సెంట్రల్ రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఆంధ్ర రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్,నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే విజయ రామిరెడ్డి,మాజీ మేయర్ భాను శ్రీ,మైనార్టీ నాయకులు సయ్యద్ సమీ,హంస హుసేని, ఇంతియాజ్,హాజీలు పాల్గొని.. చాయ్ కేఫ్,సెంట్రల్ రెస్టారెంట్ అధినేత ఎంకే సిద్ధిక్,బంధుమిత్రులతో కలిసి అట్టహాసంగా చాయ్ కేఫ్, సెంట్రల్ రెస్టారెంట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ పెద్ద పెద్ద నగరాలకు దీటుగా నెల్లూరు నగరంలో చాయ్ కేఫ్,సెంట్రల్ రెస్టారెంట్ ను ఏర్పాటు చేసిన అధినేత ఎంకే సిద్ధిక్ ని అభినందించారు.నాణ్యత పరిమాణాలతో మంచి ఆహార పదార్థాలు ప్రజలకు అందించి.. మంచి పేరు తెచ్చుకోవాలని చాయ్ కేఫ్,సెంట్రల్ రెస్టారెంట్ అధినేత ఎంకే సిద్ధిక్ కు సూచించారు.సెంట్రల్ రెస్టారెంట్ ప్రారంభి సందర్భంగా తనే స్వయంగా అన్ని వంటకాలు రుచులు చూశానని.. ఒక్కసారి ఈ రెస్టారెంట్లో తింటే.. మళ్లీ మళ్లీ తినాలనిపించే విధంగా రుచులు ఉన్నాయన్నారు.ఈ రెస్టారెంట్లో అనుభవులైన వంట మాస్టర్లచే ఇరానీ చాయ్, చికెన్,మటన్ బిరియానిలు, పలు రకాల పరోటాలు అన్ని రకాల అరుచులు కస్టమర్లు నచ్చే విధంగా అందుబాటులో ఉన్నాయన్నారు.ప్రజలందరూ రెస్టారెంట్ ను సందర్శించి.. ఆదరించాలని కోరారు. దినం దినం అభివృద్ధి చెంది రాబోయే రోజుల్లో ఇటువంటి రెస్టారెంట్లు నెల్లూరు నగరంలో మరెన్నో ప్రారంభించాలని ఆకాంక్షించారు.చాయ్ కేఫ్,సెంట్రల్ రెస్టారెంట్ అధినేత ఎంకే సిద్ధిక్ మాట్లాడుతూ రెస్టారెంట్ ప్రారంభానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ రెస్టారెంట్లో కస్టమర్లు రుచులు నచ్చే





విధంగా అన్ని వంటకాలు అందుబాటులో ఉన్నాయని.. ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా రెస్టారెంట్ ను సందర్శించి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెస్టారెంట్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# జూద క్రీడలు వద్దు సాంప్రదాయ క్రీడలే ముద్దు

**బాపట్ల – నవభూమి :** జూద క్రీడలు వద్దు సాంప్రదాయ క్రీడలే ముద్దు అని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు.ఆదివారం బాపట్ల క్రికెట్ అసోసియేషన్ వారు బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహించిన వెటరన్ క్రికెట్ టోర్నమెంట్‌లో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. కొంచెం సేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. సెక్రటరీ,ప్రెసిడెంట్,క్రీడాకారులను పలకరించి వారిలో ఉత్సాహం నింపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల క్రికెట్ అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పూర్వ విద్యార్థులు అందరూ కలిసి సంక్రాంతి పండుగను పురస్కరించుకొని క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు.సంక్రాంతి పండుగకు దూర ప్రాంతాల నుండి అనేకమంది వారి సొంత ప్రాంతాలకు వస్తుంటారన్నారు.మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా కుటుంబ సభ్యులు స్నేహితులతో ఆహ్లాదకరంగా పండుగను జరుపుకోవాలన్నారు.సంక్రాంతి పండుగకు గాలిపటాలు ఎగురవేయటం,రంగవల్లులు,కబడ్డీ పోటీలు,క్రికెట్ వంటి సంప్రదాయ ఆటల పోటీలు నిర్వహించుకోవాలన్నారు.సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించడంలో భాగంగా సోమవారం ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందన్నారు.సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఎవరైనా కోడిపందాలు, పేకాట,ఇతర జూద క్రీడలలో పాల్గొన్న,నిర్వహించిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.అటువంటి వారి మీద చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యంగా యువత జూద క్రీడలకు దూరంగా ఉండాలన్నారు.ఎవరైనా ఎక్కడైనా జూద క్రీడలు నిర్వహించిన,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న సంబంధిత పోలీస్ అధికారులకు లేదా 112 నెంబర్‌కు కాల్ చేసి సమాచారం అందజేయాలన్నారు.సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయిలో అండర్ 14 క్రికెట్ జట్టులో ఎన్నికైన అబ్దుల్ సాద్ ఉనాయిస్‌కు క్రికెట్ బ్యాటును బహుకరించి అభినందించారు. రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో సత్తా చాటి జాతీయస్థాయిలో బాపట్ల జిల్లా ఖ్యాతిని ఇనుమడిరపజేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ





డి.రామ్మోహన్,ప్రెసిడెంట్ కె.రఘునాద్‌లు ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

# కొబ్బరి అధిక దిగుబడులకు సాంకేతిక టెక్నాలజీ



**రావులపాలెం నవభూమి:** రైతాంగం అభివృద్ధి సంక్షేమాన్ని కాంక్షించి కొబ్బరి అభి వృద్ధి బోర్డు హైబ్రిడ్ వంగడాలు సస్యరక్షణ అధిక దిగుబడులు సాంకేతిక టెక్నాలజీ ఆచరణ అంశాలకు పెద్దపీట వేస్తోందని కొబ్బరి అభివృద్ధి బోర్డు చైర్మన్ శుభా నాగరాజన్ తెలిపారు. ఆదివారం స్థానిక సి ఆర్ సి కన్వెన్షన్ హాల్ నందు 45 వ కొబ్బ రి బోర్డు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొబ్బరి రైతుల అభ్యుదయానికి సౌభాగ్యానికి బోర్డు పలు పథకాలను అమలు చేస్తుందన్నారు జనవరి 12 న స్వామి వివేకానంద జయంతి కూడా జరుపు కోవడం సంతోషకరమ న్నారు. కొబ్బరి అభివృద్ధి బోర్డు తమిళనాడు, కేరళ కర్ణాటక ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాలలో కొబ్బరి సాగు కొబ్బరి పరిశ్రమ అభివృద్ధి కార్యకలాపాల పర్యవేక్షణ సమన్వయం, కొబ్బరి అభివృద్ధికి సంబంధించిన వివిధ కార్యక్రమాలు పథకాలు అమలే లక్ష్యం గా 1981 జనవరి 12న కొబ్బరి అభివృద్ధి బోర్డు ఏర్పాటయిందన్నారు. కొబ్బరి విలువ ఆదారిత పరిశ్రమల సమగ్ర అభి వృద్ధికై పలు కార్యక్రమా లను అమలు చేస్తుంద న్నారు ప్లాంటేషన్, కొబ్బరి సాగు, విస్తీర్ణం పెంపు కొబ్బరి ఉత్పాదకత పెంపు సమగ్ర సేద్యపు పద్ధతులు సాంకేతిక ప్రదర్శన క్షేత్రాలు, నాణ్యమైన పరీక్షల ప్రయోగశాలలు ఏర్పాటు, కొబ్బరి మార్కెటింగ్ విస్తృతి, విస్తరణ టెక్నాలజీ మిషన్ లో భాగంగా బోర్డు వివిధ కార్యక్రమాలను అమలు చేస్తూ సాంకేతిక నైపుణ్యా లను రైతులకు అందుబా టులో తెస్తోందన్నారు. స్థానికంగా లభించే కొబ్బరి కాయలను మాత్రమే విక్రయించు కోవడం ప్రాసెసింగ్ యూనిట్లు లేకపోవడంతో తగిన ఆదాయం స్థానిక కొబ్బరి రైతాంగానికి లభించడం లేదన్నారు. ముడిసరుకు ఆధారంగా ప్రాసెసింగ్ కొరకు పరిశ్ర మల క్లస్టర్లు, పార్కులు ప్రభుత్వ ప్రోత్సాహకాల తో ఏర్పాటు చేసుకుని అధిక ఆదాయం పొందా లని ఆయన రైతులకు సూచించారు. కొబ్బరి బోర్డు సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి కే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడంతోపాటుగా తోటల్లో వ్యాపించే తెగుళ్లు చీడపీ డల నిర్మూలన అనువైన సమగ్ర సాంకేతిక పద్ధతు లు కొబ్బరి ప్రాసెసింగ్,(శుద్ధి )వివిధ రకాల ఉత్పత్తులు సాగించడం విస్తరించడం మార్కెట్ పరిశోధనలు ప్రోత్సా హకరించడం వంటి అంశాలలో బోర్డు అన్ని విధాల సహకరిస్తుంద న్నారు. మేలి రకం కొబ్బరి మొక్కలను తక్కువ ఎత్తు లోనే అధిక దిగుబడి వచ్చే రకాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని అదేవిధంగా తోటల పున రుద్ధరణ కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడిం చారు. ఉత్పాదకత పెరుగుదల ఎగుమతుల ప్రోత్సాహం తోటలకు దింపుడు కార్మికులకు భీమా పథకాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహ కారంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. బోర్డు సీఈవో ఉద్యాన శాఖ కమిషనర్ డాక్టర్ ప్రభాత్ కుమార్ మాట్లా డుతూ స్థానికంగా కొబ్బరి విలువ ఆధారిత పరిశ్ర మల ఏర్పాటుకు అవ కాశాలు మెండుగా ఉన్నాయన్నారు బోర్డు కొబ్బరి రైతాంగానికి అన్ని విధాలుగా అండగా నిలిచి కొబ్బరి రైతు అభివృద్ధి సంక్షేమానికి భరోసాను కల్పిస్తుంద న్నారు రైతులు ఈ యొక్క అవకాశాలను సద్విని యోగపరుచు కుని అధిక దిగుబడుల ను పొందుతూ జీవన ప్రమాణాలను మెరుగు పరుచుకోవాలన్నారు. రాష్ట్రంలో ఉత్పత్తులు అధికంగా ఉన్నప్పటికీ రైతు ఉత్పత్తి దారుల సంఘాల ద్వారా పరిశ్రమల పార్కులను ఏర్పాటు చేసుకుంటే కొబ్బరి ఆధారిత వస్తువులకు మార్కెటింగ్ సౌలభ్యం బోర్డు ద్వారా కల్పించడం జరుగుతుందన్నారు కొబ్బరిలో చాలా రకాల ఉత్పత్తులు చేపట్టేందుకు ఆస్కారం ఉందన్నారు మల్టీ క్రాపింగ్ ,మల్టీ ప్లాంటేషన్ పద్ధతుల ద్వారా తోట్ల పెంపకం వల్ల అధిక దిగుబడులు ఆర్జించవచ్చునన్నారు. రైతు సంక్షేమమే పరమావధిగా బోర్డు పనిచేస్తుందన్నారు వైయస్సార్ ఉద్యాన విశ్వ విద్యాలయ ఉపకులపతి కే గోపాల్ మాట్లాడుతూ బోర్డు యొక్క బాధ్యతలు విధులు గూర్చి రైతులకు విశదీకరించారు. నాణ్య మైన కొబ్బరి ఉత్పత్తులు స్థానికంగా ఉన్నాయని విశ్వవిద్యాలయం అను సంధానంతో మరింతగా కోనసీమ ప్రాంతంలో కొబ్బరి విలువ ఆధారిత ఉత్పత్తులను మెరుగు పరిచేందుకు తోడ్పాటు ను అందించడం జరు గుతుందన్నారు. రైతులు కూడా సమిష్టిగా ముందు కు వస్తే విశ్వవిద్యాలయ అధికారులు అన్ని విధా లుగా సహకరిస్తారన్నా రు. దశాబ్దాలుగా కొబ్బరి రైతులు అభివృద్ధికి కొబ్బరి పరిశోధన కేంద్రం బోర్డు ఎంతగానో శ్రమి స్తుందన్నారు కొబ్బరిలో ఆశించే ముఖ్యమైన తెగుళ్లను గుర్తించి మందులను సరఫరా చేస్తున్నామని పాత రోగాలు మరల పునరా వృతం కాకుండా చర్యలు చేపట్టామన్నారు. జీవ ని యంత్రణ కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించ డం జరుగుతుందన్నారు. స్థానిక యూనివర్సిటీ పరిశోధన కేంద్రంలో ప్లాంటేషన్ మెటీరియల్ ఇంకా పెంచాల్సిన అవ సరం ఉందన్నారు. నీటి యాజమాన్య పద్ధతులపై కూడా రైతుల అవగాహన పెరగాలన్నారు స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు మా ట్లాడుతూ కొబ్బరి బోర్డు చల్లని చూపు ఈ ప్రాంత రైతాంగంపై మెండుగా ఉండాలని ఆశించారు తమిళనాడు కేరళలో మాదిరిగా దిగుబడులను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కోనసీమ ప్రాంతానికి బోర్డు సభ్యు లు మెరుగైన ఎనలేని సేవలు అందించాల న్నారు. జిల్లాలో సుమారు లక్ష, 25 వేలు ఎకరాల లో కొబ్బరి సాగు ఉందని ఈ ప్రాంత రైతాంగ మనుగడలో కొబ్బరి కీలక భూ మిక పోషిస్తుందన్నారు. వ్యవసాయదారిత ప్రాంతం కోనసీమ జిల్లా అని ఈ మధ్యకాలంలో కొబ్బరి తోటలు కనుమ రుగవుతున్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పంట సాగుపై తగిన సహకారం అందించాలని కోరారు. బోర్డు కూడా ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యే క దృష్టి సారించాలన్నా రు బోర్డు ద్వారా ఆదు కోవడానికి అవకాశాలు నిండుగా ఉన్నాయన్నా రు. ఇప్పటికైనా బోర్డు సానుకూలంగా స్పందించి రైతాంగ సంక్షేమానికి ముందడుగు వేయాలని కోరారు. ఈ ప్రాంత రైతాంగం కొబ్బరి తోటలు మొక్కుబడే అనుకుని అంతర్ పంటల సాగులో జీవనాధారం పొందుతు న్నారన్నారు. పూర్తిగా కొబ్బరిపై రైతుకు న్యా యం జరగడం లేదని స్థానికంగా కొబ్బరి ఈనెలు దగ్గర నుండి మొత్తం ఉత్పత్తుల తయారీకి అనువైన పరిశ్రమల క్లస్టర్లు పార్కులు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ దిశగా బోర్డు ప్రయత్నాలు ముమ్మరం చేయాలని తెలిపారు 1996లో తుఫాను మూలంగా కొబ్బరి లో చోకిన వ్యాధులు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయన్నారు కొబ్బరి రైతులు పూర్తిగా ఆదు కోవలసిన సమయం ఆసన్నమైనదన్నారు. 100 కొబ్బరికాయలు దిగుబడి వస్తే దింపుకు వలుపుకు 40 కాయలు ఖర్చు అవుతుందని ఆయన తెలిపారు దింపుకు వలుపుకు సంబంధించి ఇన్నోవేటివ్ సాంకేతికతకు అనుగు ణంగా పరికరాలను అందుబాటులోకి తేవాలన్నారు. రైతాం గానికి పెట్టుబడి ఖర్చులు తగ్గించి అధిక దిగులు వచ్చే విధంగా అన్ని విధాల ఇతోదికంగా ప్రోత్సహించాలన్నారు. హైబ్రిడ్ వంగడాలు సమగ్ర పోషకాలు సబ్సిడీలపై అందించాలన్నారు. వేసవిలో నీటి యజ మాన్య పద్ధతులను ఆచరించేందుకు డ్రిప్ ఇరిగేషన్ మరియు నీరు సరఫరా చేసే మోటార్లుకు సౌర విద్యుత్ ప్లాంట్లను నిర్మించేందుకు బోర్డు సహాయం అందించాల న్నారు. రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ మాట్లాడుతూ రాజోలు నియోజకవర్గం లో ఏటా ఇరవై కోట్ల కొబ్బరికాయలు దిగుబడి తో 200 కోట్లు టర్నోవర్ జరుగుతుందని గుజరా త్, కేరళ చతిస్గడ్ మాదిరిగా మార్కెటింగ్ సౌలభ్యం మెరుగుపరచా లన్నారు సరైన గిట్టుబాటు ధర కల్పించాల న్నారు. బేసిక్ గా నాలుగు రకాలు ఉత్పత్తులపై దృష్టి మరల్చి ఆ దిశగా పరిశ్రమల క్లస్టర్ ఏర్పా టుకు తమ నియో జకవర్గంలో తూర్పు కాలంలో 25 ఎకరాలు భూమిని కేటాయించా మని ఆ దిశగా బోర్డు చర్యలు చేపట్టాలని కోరారు. స్థానికంగా కొబ్బరి వస్తువులు వినియోగాన్ని మెరు గుపరిచేందుకు బోర్డు చర్యలు చేపట్టాలన్నారు. ధరల స్థిరీకరణకు విలువ ఆధారిత వస్తువుల తయారీకి స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటుకు కావాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. చివరి నియోజకవర్గం కావ డంతో డ్రైనేజీల వల్ల కాలుష్యం పెరిగిపోయి కొబ్బరి చెట్లు చనిపోతు న్నాయని దీనిపై కూడా బోర్డు తగిన విధంగా స్పందించి నష్టాల నివారణకు చర్యలు చేపట్టా లన్నారు. కొబ్బరి చెట్టు నష్టపరిహారాన్ని రూ 2,500 వరకు పెంచాల న్నారు. కేటాయించిన బడ్జెట్ రెండు తెలుగు రాష్ట్రాలకు 200 కోట్లు ఈ విధంగాను సరిపోదన్నా రు ఏపీ కొబ్బరి అభివృద్ధి బోర్డు విజయవాడ నుండి పరిపాలన వికేంద్రీకరణ సూత్రానికి అనుగుణంగా రాజోలు నియోజకవర్గం లో ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. మాజీ బోర్డు అధికారి మినీ మాడ్యూ ఐఏఎస్ మాట్లాడుతూ స్థానికంగా కొబ్బరి ముడిసరుకు నాణ్యమైనది లభిస్తు న్నప్పటికీ మధ్య దళారీలు ఆయా ముడి పదార్థాలనే కొనుగోలు చేసి విలువ ఆధారితంగా మార్చుకుని లాభాలను గడుస్తున్నారని అవే చిన్న చిన్న పరిశ్రమలు స్థాని కంగా ఏర్పాటు చేసు కున్నట్లయితే ఆ యొక్క లాభాలను కూడా స్థానిక రైతాంగానికి రైతు ఉత్పత్తిదారుల సంఘాల కు లభిస్తాయని ఆ దిశగా రైతులు ముందుకు వచ్చి బోర్డు సహకారంతో అభివృద్ధి పథంలో పయ నించాలన్నారు. ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఒకప్పుడు కొబ్బరి ఆదాయ వన రుగా ఉండేదని ఇప్పుడు గిట్టుబాటు ధరలు కూడా సన్నగిల్లాయని పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా ఆచరణలో పెట్టి రైతులకు అండగా నిల వాలని సూచించారు కష్టకాలంలో ప్రతి రైతులు ఆదుకునే దిశగా బోర్డు పనిచేయాలని ఆకాంక్షిం చారు. కొబ్బరి విలువ ఆధారిత పరిశ్రమలు అన్నింటిని కోనసీమ ప్రాంతానికి తీసుకుని వచ్చి అభ్యుదయ పదంలో జిల్లాను ముం దుకు నడిపించాలన్నారు ఉద్యాన విశ్వవిద్యాల యం అదనపు సంచా లకులు సి బి హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ ఏడాది బోర్డు ఆంధ్రప్రదేశ్ కు ఎక్కువ నిధులు కేటాయించిందని ఆ దిశగా పనులు కూడా జరుగుతున్నాయన్నారు కొబ్బరి సాగు పునరు ద్ధరణ అదనంగా రాష్ట్రం లో1000 ఎకరాలు విస్త రణ కు చర్యలు కొనసాగు తున్నాయన్నారు. మిషన్ ఇంటిగ్రేటెడ్ ఆర్టికల్చర్ డెవలప్మెంట్ మరియు రాష్ట్రీయ కృషి వికాస్ యోజన ద్వారా కూడా ఉద్యాన సాగు అభివృద్ధి జరుగుతోందన్నారు సస్యరక్షణ జీవ నియం త్రణ తదితర సాంకేతి కపరమైన కార్యక్రమాలపై రైతులకు అవగాహన పెరగాలన్నారు తక్కువ భూమిలో తక్కువ కాల వ్యవధిలో ఎక్కువ దిగుబడులను సాధిం చేందుకు విశ్వవిద్యాల యం బోర్డు కృషి చేస్తు న్నట్లు తెలిపారు. రేట్లు తక్కువగా ఉన్న సందర్భంలో కొబ్బరి ఉత్పత్తుల నిల్వకు ప్యాక్స్ హౌసులను రాయితీలతో ప్రోత్స హించడం జరుగుతుం దన్నారు. స్థానికంగా కొబ్బరి ఉత్పత్తులలో కోనసీమ జిల్లా ముందంజలో ఉన్నప్పటికీ ప్రాసెసింగ్ విధానంలో చాలా వెనుకబడి ఉందని ఈ నేపథ్యంలో పరిశ్రమల పార్కులు క్లస్టర్లు రాయి తీలతో ప్రోత్సహించిన అవసరం ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు సీవీ త్రినాథ్ రెడ్డి కే శ్రీనివాసులు ఆకుల రామకృష్ణ జీడి పుల్లారెడ్డి బి.వి.రమణ ఏ దుర్గేష్ బోర్డు సభ్యులు విశ్వవిద్యాలయ అధికారులు పాల్గొన్నారు



## నవభూమి ద్వారా మంత్రి సుభాష్ శుభాకాంక్షలు



**అమలాపురం. జనవరి 12. నవభూమి ప్రతినిధి** సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నవభూమితో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న తొలి సంక్రాంతి పండగ ఇది అన్నారు మన తెలుగువారి. సాంప్రదాయ సాంస్కృత ఉట్టి పడే పెద్దల పండుగ అన్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో తులతూగుతూ సుఖ సంతోషాలతో ఈ పండగను జరుపుకోవాలని మంత్రి సుభాష్ ఆకాంక్షించారు.

## ఎన్‌సీసీ విద్యార్థులకు ఎ సర్టిఫికెట్ కొరకు థియరీ ప్రాక్టికల్ పరీక్షలు



**బాపట్ల –నవభూమి:** విద్యార్థులకు భవిష్యత్తులో కోరుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి పాఠశాల స్థాయి నుంచి గమ్యంతో ముందుకు సాగాలని 22 ఆంధ్ర బేటాలియన్ ఎన్‌సీసీ తెనాలి సిఓ కల్నల్ ఎ.ఉదయ్ కుమార్ తెలిపారు. బాపట్ల ఉమేన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌సీసీ 22 బెటాలియన్ ఆదివారం ఎన్‌సీసీ ఎ సర్టిఫికెట్ థియరీ పరీక్ష,ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు మున్సిపల్ హై స్కూల్,బాపట్ల పబ్లిక్ స్కూల్, కేంద్రీయ విద్యాలయ సూర్యలంక,హెూలీ క్రాస్ హై స్కూల్ బాపట్ల,గురుకులం నర్సాయపాలెం,జడ్పీహెచ్ఎస్ చింతయపాలెం, నాట్కో గోళ్ళమూడి,10 ఆంధ్రా గర్ల్స్ బెటాలియన్ అన్ని స్కూల్స్ నుంచి 271 మంది ఎన్‌సీసీ క్యాడెట్స్ హాజరయ్యారన్నారు. ఈ పరీక్షలలో డ్రిల్‌టెస్ట్,కమ్యూనికేషన్ మ్యాప్ రీడిరగ్,వెపన్ టెస్ట్ ఎఫ్‌సీ బీసీ,పరీక్షలు జరిగాయి. 22 ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ తెనాలి సీవో కల్నల్ ఉదయ్ కుమార్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సుబేదార్ సేవ దేవ్,జెసి ఓ దిల్బాగ్ సింగ్,హవల్దార్ ఆసిఫ్ సయ్యద్,చీఫ్ ఆఫీసర్ మేజర్ కత్తి శ్రీనివాసరావు,ఏ.ఎన్.ఓ జి.శ్రీనివాసరావు,ఎం.గోపి,ఎం.యల్ తిరుపతమ్మ,కళాశాల వైస్ ప్రిన్సిపల్ హరిత పాల్గొన్నారు.

## కోడి పందాలు ఆడుతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



**బాపట్ల – నవభూమి :** రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని బేతపూడి గ్రామంలో కోడిపందాలు నిర్వహిస్తున్నారు అన్న సమాచారంతో రేపల్లె డీఎస్పీ శ్రీనివాసరావు సూచనలతో రేపల్లె పట్టణ ఇన్స్పెక్టర్ మల్లిఖార్జునరావు ఆదేశాలతో ఎస్సై రాజశేఖర్,స్టేషన్ సిబ్బంది రేపల్లె మండలంలోని బేతపూడి గ్రామ శివారులో కోడిపందాలు నిర్వహిస్తున్న స్థావరంపై రైడ్ చేసి కోడి పందాలు ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రెండు పందెం కోళ్లను, రూ. 1000 నగదును సీజ్ చేశారు. కోడిపందాలు ఆడుతూ పట్టుబడిన ఇద్దరిని కోర్టులో హాజరుపరచనున్నామని,ఎవరైనా కోడిపందాలు పేకాట ఇతర జూద క్రీడలు ఆడుతూ పట్టు పడితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని రేపల్లె పట్టణ సిఐ హెచ్చరించారు.

## పేకాట రాయుళ్ళు అరెస్ట్



**బాపట్ల –నవభూమి :** సంక్రాంతి పండుగ ముసుగులో నిర్వహించే అసాంఘిక కార్యకలాపాల్కైన కోడిపందాలు,పేకాట,ఇతర జూద క్రీడలను అరికట్టేందుకు బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు విస్తృతంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ కోడి పందెం, పేకాట,ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రదేశాలపై దాడులు నిర్వహించి వారిని అదుపులోకి తీసుకుంటున్నారు. చిన్నగంజాం ఎస్సై రమేష్‌కు రాబడిన సమాచారం మేరకు చిన్నగంజాం పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపాలెం గ్రామ శివారులలో పేకాట స్థావరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ. 1440 నగదు స్వాధీనం చేసుకుని సీజ్ చెయ్యడం జరిగింది.

## గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



**బాపట్ల – నవభూమి :** గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. నియోజకవర్గంలోని కర్లపాలెం,పిట్టలవానిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామాలలో ప్రజలకు కావలసిన మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. దీనిలో భాగంగా గ్రామాలలో నూతన సీసీ రోడ్లు నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డి.ఈ రాజన్న,ఎ.ఈ రఘు,శ్రీనివాసరావు, ఈ.ఒ.పి.ఆర్.డి. ఎలిషాబాబు,గ్రామ పార్టీ అధ్యక్షులు బొలగాని రమేష్,నరసరాజు,సాంబిరాజు,మాజీ ఎంపీపీ నారాయణ,రామకృష్ణంరాజు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతుల సంక్షేమమే ధ్యేయం

**గిద్దలూరు, –నవభూమి:** పాడిరైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. రాచర్ల మండలం గౌతవరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మినిగోకులాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం రైతులను ఉద్దే శించి అశోక్‌రెడ్డి మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పాడిరైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక నిధులు వెచ్చిస్తోందన్నారు. పశు సంవర్ధకశాఖ అధికారులు, ఉపాధిహామీ అధికారులు సమన్వయంతో పనిచేసి మంజూరైన మినీ గోకులాలను త్వరితగతిన ఏర్పాటు చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావా లని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్‌ఖాశింబీ, సర్పంచ్ లక్ష్మీదేవి, ఎంపీటీసీ సభ్యురాలు రాజేశ్వరి, టీడీపీ మండలశాఖ అధ్యక్షులు కటికే యోగానంద్, నాయకులు జీవన్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటరామిరెడ్డి, వ్యవసాయశాఖ ఏడీఏ బాలాజీ నాయక్, ఏపీవో మోషె, వివిధ శాఖల అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పశుపోషణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని టీడీపీ ఎర్రగొండపాలెం ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. మండలంలోని తోకపల్లిలో రూ. 2.30లక్షలతో ప్రభుత్వ సహకారంతో నిర్మించిన మినీగోకులం షెడ్డును శనివారం ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం నిరుద్యోగ యువత ఉపాధికి ఒక వైపు ప్రాధాన్యత ఇస్తూనే గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన ఉత్పాదకను పెంపొందించేందుకు తోడ్పాటు నందిస్తుంద న్నారు. కుల, మత, రాజకీయ, వర్గ విబేధా లకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ, పథకాలు అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జాన్ సుందరం, టీడీపీ మండలా ధ్యక్షుడు మెట్టు శ్రీనివాసరెడ్డి, మాజీ అధ్యక్షుడు గొట్టం శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, మాజీ జడ్పీటీసీలు గుమ్మా గంగరాజు, జడ్డా రవి, మాజీ సర్పంచ్ నరాలు శ్రీనివాసులు, సుబ్బరామిరెడ్డి, ఇండ్లా రామకృష్ణారెడ్డి, వెన్నా వెంకటరెడ్డి, దుగ్గెంపూడి కొండారెడ్డి, నక్కా శ్రీను, మూడమంచు కొండగురవయ్య, , ఈసీ నాయక్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. పేద రైతుల కోసం ప్రభుత్వం ఉపాధిహామీ పథకం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గోకులం షెడ్‌లు పేద రైతులకు వరమని ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. మండలంలోని మేడపి గ్రామంలో ఉపాదిహామీ పథకం ద్వారా 90 శాతం రాయితీతో రూ. 2.3 లక్షల నిధులతో నిర్మించిన గోకులం షెడ్డును మండల అధికారులు, టీడీపీ నాయకులతో కలిసి ఎరిక్షన్‌బాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో మరిన్ని గోకులం షెడ్లను రైతులకోసం మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్‌కుమార్, ఈవోపీఆర్‌డీ రామసుబ్బయ్య, ఏపీవో సుజాత, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు. మండలంలోని మొగుళ్లపల్లి గ్రామంలో నిర్మించిన మిని గోకులం షెడ్డును టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు శనివారం ప్రారంభించారు. గోకులం షెడ్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒక్కో షెడ్డు రూ. 2.30లక్షలతో నిర్మాణం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో బండారు శ్రీనివాసులు, ఏపీవో ఎం.శైలజ, ఐటీడీఏ ఏపీవో కె.నాగేశ్వరరావు, మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, కాశికుంట తాండ సర్పంచ్ ఎంసీ.హెచ్ మంత్రునాయక్, నాయకులు కంచర్ల సత్యనారాయణ గౌడ్, వెంకటరెడ్డి, మహేష్‌నాయుడు, కొత్తమాసు అనంత వెంకట సుబ్రహ్మణ్యం పసుపులేటి వెంకట నారాయణ, మేకల శ్రీను, పాలడుగు వెంకట కోటయ్య ఉపాధి హామీ ఈసీ లక్ష్మనాయక్, టీఏ గౌసియా బేగం సిబ్బంది పాల్గొన్నారు.

